

కల్వకుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ- కల్వకుర్తి

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె రోజురోజుకు ఉధృతం అవుతుంది. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని గ్రామపంచాయతీ కార్మికులు ముట్టడించారు. వారికి ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంపు ముట్టడించిన అనంతరం అక్కడే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు..



బీజేపీ దూకుడుకు కళ్లెం

- వలసల మీద ఆశలు పెట్టుకున్న బీజేపీ
- కేంద్రంలో అధికారంలో ఉండి చేసింది ఏమీ లేదంటున్న ఓటర్లు
- చరిష్మా నాయకుల కోసం వెతుకులాట
- గద్వాల, మహబూబ్‌నగర్, కల్వకుర్తిలో ఎదురు గాలి

వివిధ పార్టీల నుంచి ప్రధాన రాజకీయ నాయకులను బీజేపీ లో చేర్చుకొని మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో మెజార్టీ స్థానాలను గెలుచుకోవాలన్నది ఆ పార్టీ లక్ష్యం. అయితే ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలను చూస్తుంటే బీజేపీ దూకుడుకు కళ్లెం పడ్డట్లు ఉంది. జిల్లా లో మాజీ మంత్రి జూపల్లి కష్ణారావు తో పాటు మరో ఆరుగురు బీజేపీలో చేరుతారనే ప్రచారం జరిగింది. తాజా పరిణామాలను పట్టి చూస్తే జూపల్లి కష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైంది. కేంద్ర విధానాల వల్ల గెలుస్తాం అనుకున్న గద్వాల, మహబూబ్‌నగర్ నియోజకవర్గాలలో సైతం ఆ పార్టీకి ఎదురుగాలి వీస్తోంది.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గెలుస్తాము అనుకుంటున్న స్థానాలలో సైతం బీజేపీకి ప్రతికూల పరిస్థితులున్నాయి. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ గద్వాల నుండి పోటీ చేయనున్నారు. ఈమె ఎమ్మెల్యే మంత్రిగా గతంలో పనిచేశారు. వివిధ పార్టీలలో పని చేస్తున్న వారంతా డీకే అరుణ అనుచరులే. అయినప్పటికీ బీజేపీ భావజాలం కేంద్రంలో అధికారంలో ఉండి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం ప్రతికూల పరిస్థితులున్నాయి. ఇక్కడి నుంచి ఆమె సమీప బంధువు బండ్ల కష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు. మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాలున్నాయి.బీ ఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ నుంచి జడ్పీ చైర్ పర్సన్ సరిత పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా అంచనాలను పరిశీలిస్తే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కు ఓటమి ఖాయమని విశ్లేషకులు చెప్తున్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి టీ. ఆచారి ఇప్పటికే ఐదు సార్లు పోటీ చేసి ఓడిపోయారు. ఇతన్ని కేంద్రం వెనకబడిన తరగతుల సంక్షేమ డైరెక్టర్ గా ఎంపిక చేసింది. ఇతను ఐదు సంవత్సరాలుగా ఢిల్లీకి పరిమితమయ్యారు. వెనకబడిన తరగతుల వారికి ఇతను చేసింది ఏమీ అందుకే ఇతని అనుచరులంతా వివిధ పార్టీలలోకి చేరిపోయారు. ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా జైపాల్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రముఖ ఎన్నారై ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిలబడనున్నారు.ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి విజయ అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. మహబూబ్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీకి గతంలో ఎన్నమ్ శ్రీనివాసరెడ్డి బీజేపీ నుంచి పోటీ చేసి గెలిచారు. ఇతనికి ప్రజల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. ఇటీవల మారిన రాజకీయ పరిణామాల రిత్యా ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్లో చేరుతారనే ప్రచారం వినిపిస్తోంది. మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి గతంలో జితేందర్ రెడ్డి గెలిచారు. ఇక్కడి నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జితేందర్ రెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ బీజేపీ క్యాడర్ పూర్తిగా కనుమరుగైయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ఆదరణ ఉంది. అత్యంత పెద్ద సామాజిక వర్గమైన బీసీల అండదండలున్నాయి. ప్రజాదరణతో పాటు ట్యాంక్ బండ్ మొదలుకొని యూకో పార్క్ సిటీ అభివద్ధి చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ గెలుపు అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఇక మక్తల్ నారాయణపేట నియోజకవర్గాల పరిధిలో బీజేపీకి క్యాడర్ ఉంది. అయినా ఇటు అధికార పార్టీకి అటు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించే పరిస్థితులు లేవు.

కేంద్రం మొండి చెయ్యి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేసిన వాగ్దానాలను వమ్ము చేసింది. ముఖ్యంగా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి నేడు ఆ ఊసే ఎత్తడం లేదు. నల్లధనం వెలికి తీస్తామన్న మాట ఏమో కానీ ఆదాని అంబానీ లాంటి వ్యక్తుల కొమ్ము కాచే పార్టీగా పేరు సంపాదించుకున్నది. బిఎస్ఎన్ఎల్, పోస్టల్ రైల్వే ,విమానయాన వంటి ప్రభుత్వం ప్రైవేటు చేస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తోంది. హిందూ ,ముస్లింల మధ్యన మత చిచ్చు లేపుతోంది. అందుకే ఈ జిల్లా ప్రజలు మతతత్వ పార్టీకి వ్యతిరేకంగా లౌకిక పార్టీలకు మద్దతు పలికేందుకు సమాయం వచ్చింది.

22 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 23వ రోజుకు చేరినాయి. మంగళవారం దీక్ష శిబిరంలో స్కూలు స్వీపర్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ స్వీపర్లు 23 రోజులుగా అనేక దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గుడ్డిగా వ్యవహరిస్తూ స్వీపర్ల ఉద్యమాన్ని చులకన చూస్తుందని ఆయన ఆరోపించారు . తెలంగాణ ఉద్యమంలో స్కూల్స్ స్వీపర్ లు విద్యార్థులు ఉపాధ్యాయులు కార్మిక ఉద్యోగ సంఘాలు కీలకపాత్ర పోషించాయని అలాంటి సంఘాలు ఉద్యమాలు చేస్తా ఉంటే అవహేళనగా చూస్తూ వారి సమస్య పరిష్కారం చేయడం లేదని విమర్శించారు. 23 రోజులగా స్కూల్లో స్వీపర్లు లేక విద్యార్థులు ఉపాధ్యాయులు స్కూలును శుభ్రం చేస్తుంటే అవి చూసి కూడా రాష్ట్ర ప్రభుత్వం సమస్య పరిష్కారానికి అడుగులు వేయడం లేదని ఆయన ఆరోపించారు. ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు అందర్నీ ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారి సహకారంతో ప్రగతి భవనం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జరగబోయే పరిణామాలకి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా స్కూల్ సీపర్లు కనీస వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలని మరణించిన వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ 15 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ప్రత్యక్ష ఆందోళనకి స్కూల్ స్వీపర్లంతా ఐక్యంగా ఉద్యమించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్కూల్స్ స్వీపర్లు ఆందోళనలో ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు ఆయన హెచ్చరించారు స్కూల్ సిఫార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన మాట్లాడుతూ స్కూలు స్వీపర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తారని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సి ఫర్ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. 22 నుండి ప్రత్యక్ష ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి స్కూల్ స్వీపర్ల న్యాయమైన కోరికలను తీర్చాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ స్వీపర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రాయుడు, వనపర్తి జిల్లా అధ్యక్షులు బాలగౌడ్, బాలరాజు, జయమ్మ, రాములు, వెంకటయ్య, రాములమ్మ, జి ఆంజనేయులు, టి వీరేష్, విజయ్ కుమార్, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

అనిరుద్ రెడ్డి బహిరంగంగా కలెక్టరుకు క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్



నవ తెలంగాణ- మిడ్జిల్

మహబూబ్‌నగర్ జిల్లా ఒక దళిత దళిత కలెక్టర్ పై కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి అనిరుద్ రెడ్డి కలెక్టర్‌ను పట్టుకొని ఏం పీకుతావ్ అని అనుచిత వాక్యాలు చేశారని వెంటనే కలెక్టరుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రజాహిత పాదయాత్ర లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరుద్ రెడ్డి ఇటీవల బాలానగర్ మండల కేంద్రంలో కబ్జాలపై స్పందిస్తూ జిల్లా కలెక్టర్ రవి నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు . ఏదైనా సమస్యలు ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ వ్యక్తిగత విమర్శలకుపోయి జిల్లా అత్యున్నత హోదాలో ఉన్న కలెక్టరును ఇష్టాను సారంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. టీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. ఏం పీకుతావు అన మాటలను ఉపసరించుకోవాలి లేదా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమ కార్యచరణ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ -మిడ్జిల్

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై తెలంగాణ ఐటి శాఖ మంత్రి అనుచిత వాక్యాలు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రులు కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. మి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం కాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, మున్ననూర్ సర్పంచ్ జంగయ్య, జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్, జిల్లా కార్యదర్శి సాయిలు, మల్లికార్జున్ రెడ్డి, వార్డు సభ్యులు పర్వతాలు ,సత్తయ్య , వెంకటయ్య, రామ్ గౌడ్ వెంకట్ రెడ్డి , సత్యం గౌడ్, గౌస్, చెన్నయ్య, శ్రీశైలం, పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాడానికే సర్వసభ్య సమావేశం : ఎంపీపీ

నవతెలంగాణ -రాజాపూర్

సమస్యలను పరిష్కరించాడానికే లేకుండా చూసుకోనే మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఉందని ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో మంగళవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలపై అనగా వ్యవసాయ శాఖపై సమీక్ష గ్రామీణ మంచినీటి సరఫరా పై సమీక్ష, ఆరోగ్య శాఖ పై సమీక్ష, ప్రాథమిక విద్యాశాఖ పై రాజీవ్ విద్యా మిషన్ శాఖపై సమీక్ష, పౌర సరఫరాల శాఖ పై సమీక్ష, పశు సంవర్ధక శాఖ పై సమీక్ష,మండల మహిళా సమైక్య శాఖపై సమీక్ష, గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్ష, ఉద్యానవన శాఖపై సమీక్ష, సమగ్ర శిశు అభివృద్ధి శాఖపై సమీక్ష,రహదారులు,భవనాల శాఖపై సమీక్ష,పంచాయతీరాజ్ శాఖ పై సమీక్ష, చిన్న నీటిపారుదల శాఖ పై సమీక్ష, గ్రామీణ అభివృద్ధి శాఖపై సమీక్ష, పోలీస్ శాఖ పై సమీక్షల లోటుపాట్లను పరిశీలించి సక్రమంగా జరపాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ప్రభాకర్ రెడ్డి ,స్థానిక అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.



జీపీ కార్మికుల నిరసనలు

- మంత్రి, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించిన పంచాయతీ కార్మికులు
- వినతి పత్రలందజేత





నవతెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి క్యాంప్ ఆఫీస్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలో వామపక్ష కార్మిక సంఘాల (సీఐటియు, ఐఎఫ్టియు, ఎఐటియుసి) జేఏసీ ఆధ్వర్యంలో ముట్టడించారు. జిల్లా పరిషత్ గ్రౌండ్ లో నుంచి మంత్రి క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు జి.రాజ్ కుమార్,ఐఎఫ్టియు రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ 13 రోజులపాటు కార్మికులు మా గూడు వినరా అంటూ వీధిన పడిన కార్మికుల గురించి పలకరించిన పాపాన పోలేదు అన్నారు. కార్మికుల పొట్ట కోసం సమ్మె చేస్తుంటే అధికార అండలతో కార్మికులను బెదిరింపుకు గురి చేస్తు న్నారన్నారు. అయినా వాటికి బెదరకుండా గట్టిగా నిలబడి సమస్యలు పరిష్కరించేంత వరకు విధుల్లో చేరమంటూ కార్మిక జేఏసి తెలిపారు అన్నారు. గ్రామాలలో ప్రతి పనిని సైతం శుభ్రపంచే చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పాలవు తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ముఖ్యమంత్రి ,ప్రభుత్వ ఉద్యోగులకు, పీఆర్సి వర్తిస్తుంది కానీ గ్రామపంచాయతీ కార్మికులకు అర్థించదాని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు వారికి వేతనాలు పెంచుకుంటున్నారని మండిపడ్డారు. జిఓ 51 విడుదలకు ముందు పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. అదనంగా నియమించిన ప్రతి కార్మికుడికి పంచాయతీ గుర్తింపు కార్డు ఇచ్చి డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు గోడకు వినతి ప్రతమిచ్చి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులకు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆది విష్ణు ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర నరసింహులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పాండు, మండల అధ్యక్షుడు బాలనాగయ్య, ఐఎఫ్టియు గ్రామ పంచాయత్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట రాములు, జరీనా బేగం, సంతోష, ఆంజనేయులు, ఎం చెన్నయ్య, బాలకృష్ణయ్య, గంగాపురి, రంగయ్య, శీను,ఉషనయ్య, రమేష్, నాగప్ప, కొండప్ప, తదితరులులి పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటి ముందు ధర్నా జేఏసీ మంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బంది జేఏసీ ఆధ్వర్యంలో ముట్టడించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటి ముందు వందలాదిమంది గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా చేశారు. జేఏసీ జిల్లా చైర్మన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జేఏసీ జిల్లా కార్యదర్శి ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సాంబశివుడుమాట్లాడుతూ గత 13 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు జీతాలు పెంచాలని సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, కర్ణాటక కేరళ ,తమిళనాడు మాదిరిగా పెర్మనెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు పరచాలన్నారు. ప్రజా సేవకులు ఏం పనులు చేస్తున్నారని ఎమ్మెల్యేలు ఎంపీలు జడ్పీ చైర్మన్ లకు లక్షలాది జీతాలు పెంచారని ప్రభుత్వాన్ని నిలదీశారు. శ్రమ ద్వారా ఒళ్ళు వంచి పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచడానికి ప్రభుత్వానికి చేతులు రావడంలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. జీవో 60 ప్రకారం తక్షణమే శానిటేషన్ సిబ్బందికి 15 వేల ఆరు వందలు కారోబార్ బిల్ కలెక్టర్లకు 19500 తక్షణం అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం ఎమ్మెల్యే సోదరుడు శివర్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ ,ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కురుమన్న ,నారాయణ ,మైబు వెంకటేశు ,రవి సాగరు ,మధు హనుమంతు ,నరసింహులు, అరుణ ,నాగన్న తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఎమ్మెల్యే సోదరుడు శివర్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు ఆయన ఎమ్మెల్యే గారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ పంపిస్తామని హామీ ఇచ్చారు



జడ్చర్ల : గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసమై జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ఐదు మండలాలు జడ్చర్ల నవాబుపెట్ మిడ్జిల్ రాజాపూర్ బాలానగర్ జడ్చర్లకు పెద్ద ఎత్తున హాజరైనారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి నేతా చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి అక్కడ ధర్నా చేసి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర ధర్నా చేశారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు దాటిన గ్రామపంచాయతీ కార్మికులను సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, గ్రామపంచాయతీ కార్మికులకు ఇస్తున్న జీతం కేవలం 8500 మాత్రమే ఆ జీతం లో ముగ్గురు లేదా నలుగురు పంచు కుంటున్నారని ఆరోపించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్, కృష్ణయ్య,, కరోబార్లు లక్ష్మయ్య ,నర్సింలు, బాలస్వామి, వెంకటయ్య, శ్రీనివాస్, జంగయ్య,శంకరయ్య, పెంటయ్య, రాములమ్మ, భాగ్యమ్మ, నిర్మలమ్మ, అంజమ్మ, ఎల్లమ్మ,శ్యామలమ్మ,మీనాక్షి,లక్ష్మీదేవి పాల్గొన్నారు.

గుడిసె వాసుల ఆశలు నెరవేరేనా?

- ప్రభుత్వం ప్రకటించిన నిధులు సరిపోయేనా..
- రాష్టం ఐదు కేంద్రం 10 లక్షలు ఇవ్వాలంటున్న సీపీఐ(ఎం)
- ప్రభుత్వం ప్రకటించని మార్గ నిర్దేశకాలు
- ఓట్ల కోసమే పథకం అంటున్న ప్రతిపక్షాలు



'ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని.. ప్రభుత్వం చెప్పినప్పుడు మాకు "డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు" వస్తాయంట అని మండలంలోని చాలా గ్రామాల గుడిసెల్లో నివసిస్తున్న వారు అనుకున్నారు. నేటికీ గ్రామాల్లో ఎవరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోవడంతో...ఆ ప్రచారం కాస్త మరుగున పడిపోయింది. ప్రస్తుతం ఇండ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు అన్ని విధాల సహకరిస్తుందని ఇటీవల ప్రభుత్వం జీవో విడుదల చేయడం. పట్ల పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారు మరోసారి మాకు "గృహలక్ష్మి " పథకం ఇండ్లు వస్తాయంట!.. అని . దానిపై నవతెలంగాణ కథనం.

నవతెలంగాణ -బల్మూరు

నల్లమల్ల అటవీ సమీప మారుమూల మండలం బల్మూరు.. ఈ మండలంలో ఎక్కువ గ్రామాలు అటవీ సమీప గ్రామాలుగానే గుర్తింప బడ్డాయి. నేటికీ మండలంలోని మారుమూల గ్రామాలైన బాణాల వెంకటగిరి ,బిళ్ళకల్ ,లక్ష్మీ పల్లి, చెంచుగూడెం, గుడిబండ ,కొండనాగుల తండా ,అంబగిరి, అనంతవరం ,నర్సాయపల్లి ,బల్మూరు, గ్రామాలతో పాటు చెన్నారం, పోలిశెట్టిపల్లి ,జినుకుంట, పోలేపల్లి , వంటి గ్రామాల్లో గుడిసెలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. గహలక్ష్మి పథకం ద్వారా ఆయా గ్రామాల గుడిసెవాసుల కల నెరవేరేనా అంటూ పలువురు చర్చించు కుంటున్నారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించి ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.. ప్రస్తుతం ఉన్న ధరలతో పోల్చితే మూడు లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోవని పలువురు అభిప్రాయం విచారం వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలను దష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం పది లక్షలు కేటాయించాలని సీపీఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వడం మంచిదని ఆయా గ్రామాల కోరుతున్నారు. ఇదిలా ఉండగా గృహలక్ష్మి పథకం అర్హులైన వారు జూలై మొదటి వారం నుండి దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉందని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ గృహలక్ష్మి లబ్ధిదారులకు సంబంధించి ఇంటి నిర్మాణానికి సంబంధించి ఎలాంటి మార్గ నిర్దేశకాలు చేయలేదని అధికారులకు ఎలాంటి సమాచారం లేదని తెలిసింది.ఎన్నికల సీజన్ సమీపిస్తుండటంతో గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టారన్నారు. ఇది కచ్చితంగా ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే అని ప్రతిపక్ష పార్టీల వారు చర్చించుకోవడం వినిపిస్తున్నది.

నాకు ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేదు

నాకు ఎన్నో ఏళ్లగా ఇల్లు లేదు.ఈ గుడిసెలోనే నివాసం ఉంటున్న. నాకు ఇల్లు మంజూరి చేయండి సారు.

– గొర్ల నరసమ్మ,బల్మూరు.

బదిలీ కావడం అనేది ప్రతి ఉద్యోగికి సహజం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తికి బదిలీ కావడం సహజమని కానీ ప్రజలకు మనం చేసే సేవలే చిరస్థాయిగా పిలుస్తాయని కొల్లాపూర్ సీఐ యాలాద్రి అన్నారు. కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్స్ లో బదిలీ అయినా ఎస్ఐ రాములకు మంగళవారం బదిలీ సందర్భంగా సన్మాన మహోత్సవాన్ని కవి గాయకుడుఎదురపల్లి కాశన్న అధ్యక్షతనఈకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్లాపూర్ సిఐ యాలాద్రి, కొల్లాపూర్ ఎస్సై రమణాలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎస్సై రాములు పెద్దపల్లి మండల ఎస్సైగా వచ్చి కొద్ది కాలం అయినా శాంతిభద్రను కాపాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి వన్నెతెచ్చారని ఆయన సేవలు మండల ప్రజలు మరువలేదని ఏ ఆపద వచ్చిన 24 గంటలు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే వ్యక్తిత్వం ఉత్సాహం ఉన్న వ్యక్తి వ్యక్తి ఎస్సైరాములు అని, సమస్యలను తేవడం కాదు వాటిని పరిష్కరించుకొని బాధ్యతగా నడుచుకోవడం మంచిదని చెప్పేవారని, ముఖ్యంగా యువకులు కేసుల్లో ఉండి తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పేవారని ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు ఆయన సేవలను గుర్తు చేశారు. అనంతరం బదిలీ అయినా ఎస్ఐ రాముడు మాట్లాడుతూ మండల ప్రజలు, మండల పలు పార్టీల నాయకులు, సంఘాల నాయకులు మరియు పోలీస్ సిబ్బందికి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరించినట్లే కొత్తగా వచ్చిన ఎస్ఐ రాజుకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఎస్సై రాములు దంపతులను కొల్లాపూర్ సిఐ యాలాద్రి, పలు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఎస్సై రమణ, నూతన ఎస్సై రాజు యాదవ్, జడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు,బిజెపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జలాల శివుడు , తాలూకా హర్షన్న యువసేన నాయకులు రవి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, ప్రజాకవి మదిలేటి రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కల్వకోల్ ఎంపీటీసీ వెంకటస్వామి, స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కురుమయ్య, భార్గవ, మల్లేష్, అశోక్ గౌడ్ ,వెంకటేష్, మల్లేష్, రాములు, కళ్యాణ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలు పోవాలంటే ప్రజా పార్టీ రావాలి

- కొల్లాపూర్ గడ్డమీద పార్టీ జెండా ఎగరేస్తాం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తెలంగాణలో ప్రజా పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల కష్టాలు పోతాయాని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామంలోని బీసీకమ్యూనిటీ హాల్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ యాదవ్ సమక్షంలో గంట్రావుపల్లి గ్రామస్తులు 30 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల మధ్య ఓట్ల బదలాయింపు జరగాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ పేద ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందడం లేదన్నారు. ప్రజా పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్యం అందిస్తామన్నారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా మారుతుందన్నారు. కొల్లాపూర్ గడ్డమీద ప్రజా పార్టీ జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, పార్టీ నాయకులు బెల్లి వెంకటస్వామి యాదవ్, బాలస్వామి యాదవ్,నాగేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, సాయి రామ్, సాయి కృష్ణ, శ్రీకాంత్, మల్లేష్, కురుమయ్య, చంద్రయ్య, మల్లేష్, రామకృష్ణ, మహేష్, గంట్రావుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- పోలీసుల అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు

వంగూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించడంతో మధ్యలో పోలీసులు అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని సిఐటియు నాయకులు బండపల్లి శివరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్స్ ను ప్రభుత్వము ముందుకు తీసుకెళ్లిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తుందని ఆయన అన్నారు. జీవో నెంబర్ 51 ప్రకారం మల్టీపర్పస్ అనే విధానాన్ని రద్దు చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది దిశలవారి పోరాటముగా ఈనెల 19న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతుగా సామాజిక సంఘాలను కూడగట్టి రౌండ్ టేబుల్ సమావేశము నిర్వహిస్తామని అన్నారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీలు

నవ తెలంగాణ కొత్తకోట

క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు సుశీల్ సింగ్ బృందం మంగళవారం కొత్తకోట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు, సైబర్ క్రైమ్ నివారణ, మహిళల భద్రత విషయంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు, డ్రగ్స్ వ్యాప్తికి అడ్డుకట్ట, ప్రజల్లో పోలీసుల పనితీరుపై ఉన్న అభిప్రాయం, నేరాల నియంత్రణపై తీసుకుంటున్న చర్యలను ఎస్సై మంజునాథ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌లో దస్త్రాలను పరిశీలించారు. దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీసుల పనితీరుపై మంచి అభిప్రాయం ఉందని బృందం సభ్యుడు సుశీల్‌సింగ్ అన్నారు. నేరాల నియంత్రణపై చేపట్టిన అంశాలను పరిగణనలోకి తీసుకున్న బృందం సభ్యులు ఇప్పటికే రాష్ట్రం నుంచి టాప్ 30 పోలీస్ స్టేషన్‌లను అవార్డు కోసం ఎంపిక చేశారని, అందులో కొత్తకోట పోలీస్ స్టేషన్ కూడా ఉందని ఎస్సై వివరించారు.



గౌరీదేవిపల్లిలో కల్టివేటర్ చోరీ

రేవల్లి : మండల పరిధిలోని గౌరీదేవిపల్లి గ్రామానికి చెందిన కొండయ్య అనే వ్యక్తి పొలంలో "ఐదు నాగేళ్ల కల్టివేటర్" జూన్ 23న చోరికి గురైనట్లు గౌరీదేవిపల్లి గ్రామస్తులు తెలిపారు. చోరీకి పాల్పడ్డ కొత్త నర్సాపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్, మల్లేష్ అనే వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు వారు తెలిపారు. దొంగతనానికి సంబంధించిన రహస్యం వారి ఫోన్‌లో రికార్డ్ కావడంతో, ఈ రికార్డ్‌ను వాట్సాప్ గ్రూప్‌లో తాగిన "మత్తులో" పెట్టడం వల్ల ఆ ఇద్దరు వ్యక్తులు దొరికిపోయారని వారు తెలిపారు. రైతు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపస్తున్నామని పోలీసులు తెలిపారు. వెంకటేష్ అనే వ్యక్తిపై గతంలో చోరీకి పాల్పడ్డ కేసు నమోదు అయిందని నర్సాపల్లి గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జానారోగ్యం కోసం ప్రాణాలు ఫణంగా..

- జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అరుణ్‌కుమార్
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిలో

జిపి కార్మికులు

వనపర్తి : రాష్ట్ర ప్రజల జనారోగ్యం కోసం గ్రామపంచాయతీ కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెడుతున్నారని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు బాలుర జూనియర్



కళాశాల నుండి ప్రదర్శనగా వెళ్లి వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం మంత్రి పర్సనల్ కార్యదర్శి పూర్ణచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని, 13రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నామని, గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా నాయకులు సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అరుణ్‌కుమార్, జేఏసీ జిల్లా చైర్మన్ ప్రసాద్, జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాజు ప్రసంగించారు. స్వచ్ఛ తెలంగాణలో క్రియాశీల పాత్ర పోషిస్తూ, జనారోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పని చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు 11వ పీఆర్సీ జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు రూ.15,600, కారోబార్ బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.19,500 వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాద భీమా రూ.10లక్షలు, సాధారణ మరణానికి రూ.5లక్షలు భీమా కట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ 17 డిమాండ్లతో గత కొంతకాలంగా ప్రభుత్వానికి విన్నవించుకున్న చెవిటివానిలా వ్యవహరించడంతో అనివార్యంగా జులై 6 నుండి సమ్మె చేస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాసన సభ



తీర్మానం చేయాలని, రాష్ట్రంలో ఉన్న 50వేల మంది పంచాయతీ కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా కేసీఆర్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిస్టం రద్దుచేసి అందరిని రెగ్యులరైజ్ చేస్తానని చెప్పి ఇచ్చిన మాట తప్పాడని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 అక్టోబర్ 26న తీర్పు ఇచ్చిన రాష్ట్రంలో అమలు చేయలేదన్నారు. సఫాయి కార్మికులు సిఫాయిల్ల ఉద్యమిస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని అన్నారు. జిల్లా కేంద్రంలో వర్షంలో జీపీ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు గణేష్, కురుమయ్య, నిక్సన్, రాము, వెంకటేష్, సుబ్బయ్య, మద్దిలేటి, ఎన్.రాములు, లక్ష్మీ నారాయణ, చంద్రయ్య, శ్రీను, రామ్ చంద్రయ్య, నర్సమ్మ, పాల్గొన్నారు.

జలాశయంలో చేపలు పట్టివేత

రేవల్లి : మండల పరిధిలోని గౌరీదేవిపల్లి గ్రామంలో మంగళవారం కల్వకుర్తి మహాత్మాగాంధీ జలాశయంలో మత్స్యకారులు చేపలు పట్టారు. జలాశయంలో పెద్ద పెద్ద చేపలను సుమారుగా రెండు టన్నులు చేపలను పట్టి మత్స్యకారులు భాగాలుగా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ (భర్త) తిరుపతయ్య, ముదిరాజుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు మహేష్, సభ్యులు బాలయ్య, సుధాకర్, భాస్కర్, శివ, హరీష్, హనుమంతు, శేఖర్, యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వీపనగండ్ల : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొల్లారం, వల్లభాపురం గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ముందు మురికి నీరు నిలువ ఉండకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్ తరచు చల్లాలని వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, గ్రామ సర్పంచులు పద్మ, రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

వీపనగండ్ల : సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వరం లాంటిదని సర్పంచ్ అంజయ్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని ముల్వాపురం గ్రామానికి చెందిన భాష నాయక్ కూతురు వాసంతి అనారోగ్యం గురి కావడంతో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి డిస్టిక్ తీసుకెళ్లగా చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ 1,25 లక్షల రూపాయలు చెక్కును లబ్దిదారునికి గ్రామ సర్పంచ్ అంజయ్య నాయక్ అందజేశారు.

వ్యానులో ఆకస్మిక మంటలు



ఆత్మకూరు : వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని గోపన్‌పేట శివారులో మంగళవారం సాయంత్రం రాజస్థాన్‌కు చెందిన అమర్‌సింగ్ మందులు అమ్ముకునే వ్యక్తి వ్యాన్‌లో ఆకస్మిక మంటలు చెలరేగిన సంఘటన చోటు చేసుకున్నది. స్థానిక ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం కొత్తకోట నుండి గుల్బర్గ మీదుగా మహారాష్ట్రకు వెళ్ళుటకు గోపన్‌పేట సమీపంలో వ్యాన్‌లో షార్ట్ సర్క్యూట్ వలన మొదట చిన్నగా మంటలు రావడంతో వెంటనే అప్రమత్తమై వ్యాన్‌లో నుండి కిందికి దిగి పరుగులెత్తారని, అంతలోనే బ్యాటరీలు ఉండడంతో పెద్ద మొత్తంలో మంటలు చెలరేగి అందులోని తమ వస్తువులు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. ఈ సంఘటనలో ఎవరికి హాని జరగలేదని, కేవలం అందులో ఉన్న వస్తువులు, వ్యాను కాలిపోయినట్లు తెలిపారు. అటువైపు వెళుతున్న విలేకరులు వీడియో తీసి వాట్స్అప్ గ్రూపుల్లో పెట్టడంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ఫైర్ ఇంజన్ తెప్పించి మంటలు ఆర్పినారు. గోపన్‌పేట గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు సహాయక చర్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్

పానగల్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో సీపీఐ(ఎం) మండలస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి దళితబంధుతో కుటుంబానికి రూ.10లక్షల ఇస్తామని, బీసీలకు కుల వృత్తుల అభివృద్ధికి బీసీబంధు పేరుతో ఇస్తామన్నా లక్ష రూపాయలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కొంతమందికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ఈ ఫలాలు ప్రజలకు అందే వరకు ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇండ్ల స్థలాలు ఉన్న పేదలందరికీ ఇంటి నిర్మాణం కొరకు డబుల్ బెడ్‌రూమ్ ఖర్చు 3లక్షలు ఇస్తామని చెప్పటం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున మొత్తం రూ.15లక్షలు పెరిగిన ఇండ్ల నిర్మాణ వ్యయానికి అనుగుణంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సెంటు, గుంట భూమిలేని పేదలు నిలువ నీడ లేక ప్రభుత్వ భూముల్లో ఇళ్ల స్థలాలు ఆక్రమించి గుడిసెలు వేసుకుని పట్టాలు ఇవ్వమని పోరాటాలు చేస్తున్న పేదలను గుర్తించి పట్టాలు ఇవ్వకపోవడం దారుణంగా ఉందని ఆయన మండిపడ్డారు. అర్హులైన గిరిజనులందరికి



పోడు భూముల పట్టాలు ఇస్తామని, కొందరికే ఇవ్వడం దారుణమన్నారు. రైతులందరికీ రైతుభీమా ఇవ్వలేదన్నారు. వ్యవసాయ సీజన్ వచ్చిన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచలేదన్నారు. నకిలీని, కల్తీని నియంత్రించాలని కోరారు. అరులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే కాలంలో ఉద్యమాలు చేసి ప్రభుత్వాల మెడలు ఉంచి సాధిస్తామని హితవు పలికారు. అనంతరం సీపీఐ (ఎం) పాన్‌గల్ మండల కార్యదర్శి జి.దేవేందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రేమద్దుల గ్రామ కన్వీనర్ ఎం.వెంకటయ్య అధ్యక్షత వహించగా జి.వెంకటయ్య జి.భగత్‌తో పాటు 100మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

24గంటలు కరెంట్ ఇస్తుంది కేసీఆర్ మాత్రమే



కొత్తకోట : 24గంటల కరెంట్‌ను ఉచితంగా ఇస్తుంది కేసీఆర్ మాత్రమే అని అందుకే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతని ఎంపీపీ గుంత మౌనిక అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామ రైతువేదిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి 3గంటల కరెంట్ సరిపోతుందన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై దేవరకద్ర నియోజకవర్గ రైతాంగం మండిపడుతోందన్నారు. 3గంటల కరెంట్ సరిపోతదన్న కాంగ్రెసోళ్లకు ఓటేయమని చెప్పారు. అన్నదాతలను అవమానించిన కాంగ్రెస్ మాకొద్దు రైతులకు కరెంటు, పెట్టుబడి, సకాలంలో ఎరువులు విత్తనాలు అందిస్తున్న బీఆర్ఎస్‌కే ఓటేస్తామని స్పష్టం చేశారు. గతంలో కరెంట్ కోసం 24గంటలు చేనుకాడ పడిగాపులు కాశామని, ఈరోజు మాకు అవసరం అయినప్పుడు వెళ్లి కరెంటును ఉపాయోగించుకుంటున్నామని, రైతుల జోలికొస్తే కాంగ్రెస్ అడ్రస్‌ను గల్లంతు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యం

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు

వనపర్తి : స్వాతంత్ర పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పాత్ర శూన్యమని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణ యాదవ సంఘం భవనంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు అధ్యక్షతన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు, ఐఎఫ్‌టీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక-కార్పొరేట్ అనుకూల విధానము అనుసరిస్తున్నదని, ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర పోరాటంలో పాత్ర లేని ఆర్ఎస్ఎస్, బీజేపీ స్వాతంత్ర పోరాట ఫలాలను ప్రజలకు దక్కకుండా వారి అనుచరులకు, కార్పొరేట్ సంస్థలకు ఆదాని, అంబానికి దేశ సంపదలను కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా-దేశాన్ని వదిలి వెళ్ళండని పోరాడితే, నేడు వెల్కమ్ ఇండియా దేశాన్ని దోసుకుపోండని బీజేపీ పాలకులు పిలుస్తున్నారని విమర్శించారు. ప్రజాధనంతో ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసుకుంటే నేడు నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని రూ.6లక్షల కోట్లకు ప్రవేటికరించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. అదాని 2014లో రూ.56వేల కోట్లు సంపద వుంటే నేడు రూ.16లక్షల కోట్ల అధిపతి అయ్యారని, 2014లో ప్రపంచ ధనవంతుల జాబితాలో 609వ స్థానంలో ఉంటే నేడు రెండో స్థానంలోకి ఎగబాకారని, దీన్ని హిండెన్ బర్గ్ సర్వే రిపోర్ట్ బయట పెట్టిందన్నారు. 29 కార్మిక చట్టాలు ఉంటే వాటిని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తెచ్చారని, వీటిని రద్దు చేసి కార్మికుల హక్కుల రక్షణ కోసం దేశాన్ని కాపాడుకునేందుకు ఆగస్టు 9, 10 తేదీల్లో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు "మహా పడావ్" పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం



నిర్వహిస్తామని, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశ రక్షణ కోసం, కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నిక్సన్, సహాయ కార్యదర్శి రాము, ఏఐటీయూసీ నాయకులు సురేష్, సీఐటీయూ నాయకులు ఎన్.రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం



కొత్తకోట : జగిత్యాల జిల్లాలో కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో సోమవారం అగ్రనేత రాహుల్ గాంధీపై చేసినా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోనీ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లేపాగు ప్రశాంత్ మాట్లాడుతూ కేటీఆర్ కేవలం కేసీఆర్ కొడుకు మాత్రమే అధికారం ఉందని విర్రవీగితే ప్రజలకు ఓటుతో ఎలా బుద్ధి చెప్పాలో తెలుసన్నారు. 1999లోనే ఎలక్షన్ మేనిఫెస్టోలో ఉచిత కరెంట్ గురించి ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అని అన్నారు. 2004లో ఉచిత విద్యుత్తు ప్రారంభించింది కాంగ్రెస్ అని, 2024లో 24గంటల ఉచిత విద్యుత్తు ఇచ్చేది కాంగ్రెస్ రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం, అభివృద్ధి అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో ప్రధాన కూడలిలో మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాకలకు నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండలం మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు తులసిరాజు, సోషల్ మీడియా ప్రతినిధి తౌఫిక్, డైరెక్టర్ రాములు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఎస్ఎఫ్ఐ బృందం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్

కొత్తకోట : వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మహేందర్ అనే విద్యార్థి శనివారం రాత్రి పాముకాటుకు గురి కావడంతో ఆ మరుసటి రోజు ఉదయం పరిస్థితి విషమించడంతో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. దీంతో సోమవారం సాయంత్రం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్, ఎస్ఎఫ్ఐ బృందం ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాముకాటుకు గురైన విద్యార్థి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ కూడా లేదు. గురుకుల పాఠశాల ప్రారంభమై రెండు మాసాలు కావస్తున్న నేటికి పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వకపోతే వారి చదువులు సాగేదెలా అని మండిపడ్డారు. గురుకుల పాఠశాల గ్రౌండ్‌లో, బాత్‌రూమ్స్‌లో కనీసం సరైన లైట్స్ కూడా లేవని, బాత్‌రూమ్స్‌లో మొత్తం వాటర్ లీక్ అవుతుందని, స్నానాలు బయటే చేస్తున్నారన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని, దాన్ని బాగుచేసే నాథులు లేరని కనీసం సమస్యలు కళ్ళ ముందు కనిపిస్తున్న ఏం పట్టనట్లు బాధ్యత రహితంగా ప్రిన్సిపల్ వ్యవహరిస్తున్నారు. 550మందికి పైగా చదువుతున్న విద్యార్థులకు సరైన తరగతి గదులు లేక వరండాలోనే కూర్చోవడం, తరగతి గదిలోనే క్లాసులు బోధింస్తున్నారున్నారు. గతంలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. వీటిపై ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని సమస్యలు పరిష్కరించాలన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్, కొల్లాపూర్ ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థి పాముకాటు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో



గురుకుల పాఠశాల కోసం స్థల సేకరణ చేసినప్పటికీ, బడ్జెట్ కేటాయించినప్పటికీ ఏళ్ల గడిచినా ఇప్పటికి నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే సొంత భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించిన వారిలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి ఉన్నారు.

నా కొడుకు చదువుకు సహకరించండి

- తల్లిదండ్రుల ఆవేదన



కొత్తకోట : నా కొడుకు డాక్టర్ చదివి గొప్పవాడు అవుతాడని ఆశించిన అందుకోసం నాకున్న అర ఎకరా పొలం, రెండు ప్లాట్లు అమ్మి విదేశాల్లో ఎంబీబీఎస్ చేర్పించి రెండో సంవత్సరం వరకు చదివించిన మూడో సంవత్సరం చదవడానికి డబ్బులు లేక విదేశాల నుండి తిరిగి వచ్చేశాడు. ఇప్పుడు చదివించడానికి నా దగ్గర ఏ మాత్రం స్తోమత లేదు నా కొడుకుకు ఎవరైనా చదువు భిక్ష పెట్టాలని ఓ తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకున్న సంఘటన కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలో జరిగింది. అమడబాకుల గ్రామానికి చెందిన ఆశీర్వాదం, రాజలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు అభిషేక్ కజకిస్తాన్ దేశంలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. కష్టపడి ఉన్న ఆస్తిని అమ్మి రెండో సంవత్సరం వరకు చదివించాను. మూడోవ సంవత్సరంలో పరీక్ష ఫీజ్ కట్టలేక పరీక్షలు రాయలేదు. చదువు ఆపేసి ఊరికి వచ్చేశాడు. ఓ పక్క కుటుంబ సమస్యలు చుట్టుముట్టాయి. కనీసం కుటుంబం కూడా గడవలేని పరిస్థితిలో మేము ఉన్న ఇలాంటి పరిస్థితి లో మా కుమారుడు చదువు ఆగిపోవడం వల్ల మరింత కృంగిపోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మా కుమారుడు డాక్టర్ అవుతాడన్న కళ కలగానే మిగిలిందని బోరున విలపించారు. మా కుమారునికి చదువు భిక్ష పెట్టాలని అందుకు దాతలు సహకరించాలని చేతులు జోడించి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. ఎంతో మందికి ఎన్నో రకాల సహాయ సహకారాలు అందిస్తున్నవారు చాలా ఉన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు ఎవరైనా సరే నా కుమారుని చదువుకు సాయం చేయాలని కోరారు. 9989872003 నంబర్ కు ఫోన్ చేసి సాయం చేయాలని అలాగే ఆర్థికసాయం చేయాలనుకునే వారు గూగుల్‌పే నంబర్ 2681599513 కి వేయాలని దాతలను కోరారు.

నేరాల నిర్మూలనకు, శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ : డీఎస్పీ

- 65 మోటార్ సైకిళ్లు, ఒక ఆటో సీజ్

కొత్తకోట : కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని కోట్ల ఆంజనేయస్వామి, ఎస్సీ కాలనీలో మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వనపర్తి డీఎస్పీ ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, 6మంది ఎస్సైలు, మొత్తం 65మంది పోలీసు అధికారులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఆంజనేయ స్వామి టెంపుల్ ఏరియా, ఎస్సీ కాలనీలో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 65మోటార్ సైకిళ్లు, ఒక ఆటోలు సీజ్ చేసి కొత్తకోట పోలీస్



స్టేషన్‌కు తరలించారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, దొంగతనం ఫోన్ల రికవరీ మొదలైన వాటిపై అవగాహన నిర్వహించారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, ఎవరైనా కొత్త వ్యక్తులుగాని, నేరస్తులుగాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందన్నారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలకు సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 100కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కొత్తకోట, పెద్దమందడి, మదనాపూర్ సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వీపర్ల డిమాండ్లపై సీఐటీయూ నేతల వినతి



ఆత్మకూరు : స్వీపర్ల డిమాండ్ తీర్చాలని ఏఐటీయూసీ నేతలు రాష్ట్ర నేత పి.సురేష్, జిల్లా కార్యదర్శి మాసన్న డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాలోని స్వీపర్లు ర్యాలీగా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్లుగా కొందరు నెలకు ఒకవి రూ.1623, మరికొందరు రూ.4000లతో పని చేస్తూ అర్ధలతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. చనిపోయిన స్వీపర్ కుటుంబాల్లో మరొకరికి ఉద్యోగం ఇవ్వాలని, అన్ని సౌకర్యాలు స్వీకర్లకు కల్పించాలన్నారు. అన్ని పాఠశాలలో స్వీపర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా కార్యదర్శి కాజా పాషా, స్వీపర్ల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ విద్యారంగం సమస్యలను పరిష్కరించాలి

పెబ్బేరు : యూఎస్‌పీసీ మొదటిదశ పోరాట కార్యక్రమంలో భాగంగా మండలంలో వివిధ పాఠశాలల్లో పర్యటించి తక్షణమే రెండవ పీఆర్సీని నియమించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానంను సవరించాలని, బదిలీలు, పదోన్నతుల కోడ్ రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిమాండ్స్‌తో కూడిన కరపత్రాన్ని ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ జిలా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు బీసన్న, వినోద్‌కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని, ప్రతీ నెలా మొదటి తేదీననే వేతనాలు చెల్లించాలని, పండిట్, పీఈటీలకు పదోన్నతుల్లో సీనియార్టిని కల్పించాలని డిమాండ్ చేశారు. 317 జీఓలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాలకు పంపించాలనీ మోడల్‌స్కూల్, గురుకుల, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సమస్యల కోసం వచ్చే నెల 12న జిల్లా కేంద్రాల్లోను, సెప్టెంబర్ ఒకటో తేదీన జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి



చేశారు. కార్యక్రమం లో విజయ్‌కుమార్, జ్ఞానలక్ష్మి వినోద్, శ్రీలత, కవిత, శ్రీధర్, సుచరిత, రజనీ, పావని, తిరుపాజి, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో పెట్రోల్ బాటిల్ తో మహిళ ఆత్మహత్య యత్నం!!

• "భూ వివాదం చావే శరణ్యం"

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. బిజినపల్లి మండలం సల్కర్ పేట గ్రామానికి చెందిన జ్యోతి కుటుంబ సభ్యుల మధ్య భూవివాదం ఉంది. గత రెండు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో చావే శరణ్యం అని భావించిన ఆమె హత్యయత్నానికి మంగళవారం కలెక్టరు కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మ తయత్నానికి పాల్పడింది. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకున్నారు. బాధిత మహిళా మాట్లాడుతూ గ్రామంలో తమ మామగారు నుంచి వారసత్వంగా తన భర్తకు రావలసిన వ్యవసాయ భూమిని బావ అక్రమంగా పట్టా చేసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు సంవత్సరాలుగా తమకు న్యాయం చేయాలని రాజకీయ నాయకులకు అధికారులకు మొరపెట్టుకున్న తమకు న్యాయం చేయకుండా వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. పట్టా లేని భూమిలో కూడా వ్యవసాయం చేసుకునేందుకు తాము ప్రయత్నిస్తే దాడులు చేసి వాటిలో కొంత భాగాన్ని నా భర్త అన్న కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదని కలెక్టర్ కార్యాలయం ముందు బేటాయించారు. కలెక్టర్ ఈ సందర్భంగా పిలిపించుకుని మాట్లాడుతూ కోర్టుకు వెళ్లి పరిష్కరించుకోవాలని సూచించడం తగదని తమకు ఎలాంటి ఆస్తుపాస్తులు లేవని కోర్టుకు వెళ్లే స్తోమత కూడా లేదని ఆమె వాపోయారు. పట్టా లేని స్థలంలో తాము వ్యవసాయం చేసుకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చేదాకా కదిలేది లేదని పట్టుపట్టారు. దీంతో పోలీసులు వారిని పోలీస్ స్టేషనుకు తరలించారు.



విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ వితరణ

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలంలోని సింగోటం ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాదాపు 25వేల రూపాయల విలువ చేసే 100 బ్యాగ్స్‌ని సింగోటం పాఠశాల విద్యార్థులకి ఉచితంగా పంపిణీ చేశారు సింగోటం గ్రామవాసి,ప్రజా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆస్తి అంతస్తులు ఎన్ని ఉన్న కూడ సహాయం చేసే గుణం కొందరికే ఉంటుందన్నారు. ఒకరని..మనం పుట్టిన ఊరికి తన వంతు సాయం చేయాలనే తపనతో తను చదువుకున్న పాఠశాల విద్యార్థులకి స్కూల్ బ్యాగ్స్ అందించటం గొప్ప విషయమని చెప్పారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచి కృష్ణయ్య పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్‌లకువరం ఓపెన్ స్కూల్ విధానం

కందనూలు : చదువుతోనే గౌరవం చదువుకుంటే భవిత బంగారం చదువును మళ్ళీ కొనసాగిద్దాం సమాజంలో మనము గుర్తింపు పొందుదాం బంగారు తెలంగాణ సాధిద్దాం మన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ విద్యా విధానం రాష్ట్రంలోని మధ్యలో చదువు మానివేసిన విద్యార్థులకు ,మహిళలకు, పలురకాల వృత్తుల్లో వ్యాపార రంగంలో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘాల సభ్యులకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి సువర్ణ అవకాశమని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. ఓపెన్ స్కూల్ విద్యా విధానం ద్వారా పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ అన్ని గ్రూపులలో విద్యార్థులకు చదువుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు.జిల్లాలో ఉన్న వివిధ అధ్యయన కేంద్రాలలో ఆగస్టు10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ నాగరాజు విద్యా శాఖ పరీక్షల విభాగం అధికారి శ్రీ రాజశేఖర్ రావు గారు జిల్లాలోని మండల విద్యాధికారులు మరియు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు జిల్లా లోని వివిధ అధ్యయన కేంద్రాలు కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

మండల అధికారులు లేని సర్వసభ సమావేశం

తాడూర్ : తాడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఎంపీపీ శివలీల అధ్యక్షతన మంగళవారం సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ఒకటి రెండు శాఖల అధికారులు తప్ప మిగతా శాఖల అధికారులు హాజరు కాలేదు వారి అసిస్టెంట్ల సమావేశానికి హాజరయ్యారు. వారిని ఉద్దేశించి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు రమణ మాట్లాడుతూ సర్వసభ సమావేశానికి డివిజన్ జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాల్సి ఉండగా కనీస మండల స్థాయి అధికారులు కూడా హాజరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు అన్ని పనులు మానుకొని ప్రజాప్రతినిధులు సర్వసభ సమావేశానికి హాజరైతే వివిధ కారణాల సాకు చెప్పి వారి అసిస్టెంట్లను సమావేశానికి పంపిస్తే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి అని చెప్పి ఎంపీడీవోను నిలదీశారు ఇక ముందు జరిగే సర్వసభ సమావేశానికి అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో అల్లాపూర్ సర్పంచ్ నిరంజన్ అన్నారు కో-ఆపరేటివ్ చైర్మన్ సమద్ పాషా ,శిరీష వాడ ఎంపిటిసి బచ్చిరెడ్డి , పాపగల్ శిరీష వాడ లచ్చిరాం, ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి ,ఎంపీడీవో గంగమోహన్ అంగన్వాడి సూపర్వైజర్ వనిజ ఎంఈఓ భాస్కర్ రెడ్డి ఆర్ఐ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఉద్యోగ భద్రత వేతనాలు పెంచాలి

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలకు టీఎన్జీవో నాయకులు షర్పుద్దీన్ సంఘీభావం తెలుపడం జరిగింది . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి షర్పుద్దీన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160 మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో బ్రతుకు బండి లాగిస్తున్నారని దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు ఉదయం పాఠశాల ప్రారంభం మొదలు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్కూల్ పిల్లలను అదేవిధంగా ఉపాధ్యాయులను ఆరోగ్యకరంగా ఉంచుతున్న స్వీపర్ల పట్ల ప్రభుత్వ యొక్క నిర్లక్ష్యం సరికాదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్ల కు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్ కోశాధికారి నరసింహ, బాలస్వామి, ఉపాధ్యక్షులు నరసింహ, సలీం, సహాయ కార్యదర్శి నరసింహ ,రామేశ్వరమ్మ పద్మ, అలివేల, అర్జున్, మామదల్లి, రామస్వామి, నారాయణ గౌడ్ ,నారాయణ, నిరంజన్, పుల్లయ్య ,జయమ్మ అర్ధారళి, నారాయణ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

ఎస్ఓను విధుల నుంచి తొలిగించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్.



పెంట్ల వెల్లి : మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాల ఎస్ ఓ విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వలన ఆమెను ను సస్పెండ్ చేయాలని పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .తారా సింగ్,కొల్లాపూర్ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శి లు సులిగిరి తరుణ్ ,రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు, టాయిలెట్స్ బాత్రూమ్స్ కు విద్యార్థులు బయటికి వెళ్తున్నారని విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనం పెట్టకుండా నాసిరకమైనటువంటి నీళ్ల చారు అన్నంలో రాళ్లు వస్తున్నాయని విద్యార్థులతోనే ఆదివారం రోజు వంటలు కూడా చేపిస్తున్నారని వారు ఆరోపించారు, కనీసం విద్యార్థులను వారి తల్లిదండ్రులు చూడడానికి వస్తే ఎందుకొచ్చరు ఏం పని మీద వచ్చరు అని కేజీబీవీ ఎస్ ఓ గాదిరించి మాట్లాడి కనీసం వారి తల్లిదండ్రులను కేజీబీవీ హాస్టల్ లో రాణించే పరిస్థితి లేదని వారన్నారు, అదేవిధంగా స్నానాలు చేయడానికి నీళ్ల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు.విద్యార్థుల దగ్గరికి బయటి వ్యక్తులు ఎవరైనా వస్తే కనీసం వాళ్లతో లెటర్లు రాయించుకోకుండా ,కానీసం ఒక రికార్డ్ మెంటనేన్స్ లేకుండా వారితో సంతకాలు కూడా చేయించుకోకుండా విద్యార్థులను బయటి వ్యక్తులతో విద్యార్థులను పంపిస్తున్నారని వారన్నారు.ఈ విధంగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేసినందుకే మొన్న ఆదివారం రోజు ఒక విద్యార్థి ఒకరోజు బయటి వ్యక్తి తో బయటికి వెళ్ళింది ,అవిషయాన్ని బయటకు పొక్కకుండా ఎస్ ఓ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయత్నం చారు.బయటకు వెళ్లిన విద్యార్థి ఒక్కరోజు రాకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన వెలుగు చూసింది ఎంటకెలకు విద్యార్థ సోమవారం సాయంత్రం కస్తూర్బా పాటశాల కు రావడం తో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు, ఇంత నిర్లక్ష్యంగా తెలియని వ్యక్తులు దగ్గర పంపడం వెనుక గెట్ వాచ్ మెన్, ఎస్ ఓ ప్రధానంగా నిర్లక్ష్యం వహించడం వల్లే మా అమ్మాయి బయటకు పోయిందని తక్షణమే వారి సస్పెండ్ చేయాలని ఉన్న విద్యార్థులకు రక్షణ కలిపించాలని జిల్లా ఉన్నత అధికారులను కోరారు, కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు వండుతున్నారని వారు అన్నారు, ఆదివారం రోజు మధ్యాహ్నం పూట మూడు గంటలకు భోజనం పెడుతున్నారని దీనివల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు .కావున జిల్లా విద్యాధికారులు వెంటనే దీనిపైన స్పందించి హాస్టల్ లో ఉన్న ఎస్. ఓ నీ మరియు గెట్ వాచ్ మెన్ లను తక్షణమే విధుల్లో నుంచి సస్పెండ్ చేయాలి అని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యార్థులకు తక్షణమే సిసి ఫుటేజ్ నీ ఏర్పాటు చేయాలని కేజీబీవీ లో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి తక్షణమే ఈ యొక్క సమస్యలను తీర్చాలని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్,వెంకటేష్,భాను,మంజు,భాను ప్రసాద్, పాల్గొన్నారు.

ఇంటి జగా ఇచ్చేంత వరకూ పోరాటం

• పెంట్ల వెల్లి అంబెడ్కర్ విగ్రహం దగ్గర నుంచి కొల్లాపూర్ ఆర్‌డిఓ కార్యాలయం వరకు పాదయాత్ర
• గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి
• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ పెంట్లవెల్లి

మండల కేంద్రం నుండి గుడిసెలు వేసుకున్న పేద ప్రజలందరూ కలిసి గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పెంట్ల వెల్లి అంబెడ్కర్ విగ్రహం నుంచి కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం వరకు ఎర్ర జెండా చేత పట్టుకొని పాదయాత్రగా బయల్దేరి న పేద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 22, 27లో 14 ఎకరాల 36 గంటల భూమిలో 20 రోజుల నుంచి





ప్రజలు గుడిసెలు వేసుకుని దాదాపు 20 కుటుంబాలు అక్కడే నివాసం ఉంటున్నారని తెలిపారు. రాత్రిపూట కరెంటు లేక నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు వీరికి కరెంటు సౌకర్యం, మంచినీటి సౌకర్యం కల్పించి గుడిసెలకు పట్టాలి ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ ఈ ప్లాట్లు పంచకపోతే దశల వారి ఉద్యమాలు కొనసాగిస్తామని ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, శ్రీనివాసులు, రాజేష్, లబ్ధిదారులు లావణ్య, రమాదేవి, అరుణ, ప్రమీల, రాజు, రామకృష్ణ, రాము, అబ్దుల్లా, లక్ష్మి, సరోజ, కురువమ్మ, ఈ కురువమ్మ, రవి, నాగమ్మ, పార్వతి, సాయమ్మ మహిళలు పాల్గొన్నారు.

బూత్ లెవల్ అధికరిలదే కీలక పాత్ర : కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు

ఎన్నికల ఓటరు జాబితా తప్పులు లేకుండా శుద్ధమైనదిగా తయారు చేసుకోవడంలో బూత్ లెవల్ అధికరిలదే కీలక పాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా, నియోజక వర్గ ఎన్నికల శిక్షకులతో సమీక్ష నిర్వహించి వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి శుద్ధమైన ఓటరు జాబితా రూపొందించుకోవడం చాలా అవసరమన్నారు. తప్పులు



లేని ఓటరు జాబితా తయారు చేసుకునేందుకు బూత్ స్థాయిలో బిఎల్.ఓ లది కీలక పాత్ర ఉంటుందన్నారు. ఇంటింటికి తిరిగి పూర్తి వివరాలు సేకరించి తగిన ఆధారాలు సేకరించాల్సి బాధ్యత బి.ఎల్. ఓ లపై ఉంటుందన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ మను చౌదరి, మాస్టర్ ట్రైనర్ లు, నియోజకవర్గ ట్రైనర్ లు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనతోనే నాణ్యమైన ఉచిత విద్యుత్

• ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

సీఎం కేసిఆర్ గారి నాయకత్వం, దక్షత, సంక్షేమ పాలనతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం అచ్చంపేట మండల పరిధిలోని పులిజాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రైతులు నిరసన చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ఉచిత విద్యుత్తుతో తెలంగాణ రాష్ట్రం దేదీవ్యమానంగా వెలుగొందుతుంటే, పరాయి పాలకులు, కిరాయి నేతల కాంగ్రెస్ పార్టీ కళ్లు మండుతున్నాయని విమర్శించారు. వ్యవసాయం



దండగ అన్న చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి చంద్రభూతం లెక్క తెలంగాణను పట్టుకుని పీడిస్తూ పెను భూతంగా మారాడని రాష్ట్ర ప్రజలు మండ పడు తున్నారన్నారు. ఈ వెలుగులను ఆర్పాలని, రైతులను చీకట్లో పాము కాటుకు, కరెంటు షాక్ కు బలి చేయాలని, తెలంగాణ వ్యవసాయాన్ని తేరుకోకుండా చేయాలని, అధికారం హస్తగతం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలు బట్టబయలు అయ్యాయని అన్నారు. కేసిఆర్ ఉచితంగా కరెంటు ఇస్తూనే, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి, రైతుబంధుతో పెట్టుబడి సాయం అందించి, రైతు భీమా తీసుకొచ్చి, రైతు వేదికలు నిర్మించి, రైతు కల్లాలు ఏర్పాటు చేసి పండిన పంటను కొనుగోలు కేంద్రాలతో ధాన్యం మొత్తం సేకరించి తెలంగాణలో రైతులు మూడు పంటలతో ముచ్చటగా మురిసిపోయేటట్లు చేస్తున్నరని వివరించారు. అమెరికాలో కాంగ్రెస్ రైతు వ్యతిరేక కుట్రలు రేవంత్ రెడ్డి రూపంలో బయటపడడంతో తెలంగాణ రైతులు భగ్గు మంటున్నారని, కరెంటు వ్యతిరేక కాంగ్రెస్ తీరుపై రైతన్నలు కదం తొక్కుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి అరుణ, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, రామాచారి, రవీందర్ రెడ్డి, మల్లేష్, రవి, రైతులు, పాల్గొన్నారు.

'జీపీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలి'

కందనూలు : గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మరణిస్తే 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని అక్రమంగా తొలగింపులు ఆపాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు 11వ పిఆర్సి ప్రకారం మినిమం బేసిక్ 19 వేల రూపాయలు చెల్లించాలని జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 ఆపరేటర్స్ ఎలక్ట్రీషన్ డ్రైవర్లకు కారోబార్ బిల్ కలెక్టర్లకు 19 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఉపాధ్యక్షులు రామకృష్ణ రాములు సైదులు మల్లికార్జున్ ఐద్వా జిల్లా కార్యదర్శి గీత కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కాశన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు


తెలకపల్లి : ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ తీరుకు నిరసనగా గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ముందు నిరసన చేశారు. ఈ సందర్భంగా జీపి కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం తాత్కాలిక పోటీ కార్మికులను తీసుకువచ్చి కుట్రలు చేస్తుందని వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండల కేంద్రంలోనీ స్థానిక నెహ్రూ చౌరస్తాలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక



సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన సమ్మె మంగళవారం 13వ రోజు కు చేరుకుంది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎండి సైదులు, ఉపాధ్యక్షులు వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, రాములు, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికులు తమ హక్కులు, సమస్యల సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 13 రోజులుగా సామరస్యపూరితంగా సమ్మె చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోకపోవడం చాలా దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్. మల్లేష్, జిల్లా గిరిజన సంఘం కార్యదర్శి శంకర్ నాయక్, జిల్లా నాయకురాలు ఏ. నిర్మల అన్నారు.అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు మంగళవారం పుర వీధుల గుండా డప్పు చప్పట్లతో ర్యాలీ నిర్వహించి అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సంవత్సరాల తరబడి జీతాలు రాకున్నా తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సకాలంలో జీతాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే జులై 21న జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిరచి కలెక్టర్‌ను ఘోరావ్ చేస్తామని హెచ్చరించారు. జేఏసి నాయకులతో చర్చించి కార్మికుల న్యాయమైన హక్కులు, తమ సమస్యలను పరిష్కరించి వారి జీతాలు పెంచి సకామంలో చెల్లించాలని, లేని పక్షంలో రాష్ట్రంలోని కోటీ యాబది మంది కార్మికుల అండతో రాష్ట్ర రాజధానిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్, సీఐటియు జిల్లా నాయకులు శివరాములు, అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండలాలలోని గ్రామ పంచాయతీ కార్మికులు, సీపీఐ(ఎం) సిఐటియు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.


తిమ్మాజిపేట్ : గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఉపాధ్యక్షులు రామకృష్ణ రాములు సైదులు మల్లికార్జున్ ఐద్వా జిల్లా కార్యదర్శి గీత కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కాశన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు



కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

ఉప్పునుంతల : రాహుల్ గాంధీ పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఉప్పునుంతల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బల్మూరు : రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ తీరు మార్చుకోవాలని నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రె పార్టీ



మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో బల్మూర్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, రాంప్రసాద్ గౌడ్, మషన్న, రమేష్, శ్రీనివాస్ చంద్రమౌళి,వెంకటయ్య, ఖదీర్, వెంకటయ్య, బాలస్వామి, వెంకటయ్య, శ్రీపతిరావు, విష్ణు, టీక్యా నాయక్,హంక్యా నాయక్ కొండల్ సునీల్, రఘుపతి,యాదయ్య,శీను, రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పదర: డిసిసి అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు పదర మండల కేంద్రంలో స్వామి వివేకానంద చౌరస్తాలో పదర మండల పార్టీ అధ్యక్షుడు ఏడుపుల రామలింగయ్య ఆధ్వర్యంలో కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామలింగయ్య, గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యని అనిల్ కుమార్, గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షరీఫ్, నాయకులు వెంకటయ్య, హరికృష్ణ, దేవేందర్, సత్యనారి పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ హోదాకు వన్నె తెచ్చిన మను చౌదరి

కందనూలు : తెలంగాణ ప్రభుత్వం ప్రతి జిల్లాకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అని కొత్తగా పోస్ట్ ప్రవేశ పెట్టగా ఎలాంటి విధులు ఎలా నిర్వర్తించాలో అందుకు అనుగుణంగా విధులు నిర్వహించి వన్నె తెచ్చారనీ అదనపు



కలెక్టర్ మను చౌదరిని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ప్రశంసించారు. బదిలీ పై వెళుతున్న అదనపు కలెక్టర్ ను మంగళవారం జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఘనంగా సన్మానం చేసి ఆత్మీయ వీడ్కోలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులంతా విధుల్లో కష్టపడి పనిచేస్తేనే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఉద్యోగరీత్యా బదిలీలు సహజమేనని, కానీ విధుల్లో ఉన్నరోజులు కష్టపడేతత్వంతో రాణించేలా ప్రతి అధికారి కృషిచేయాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ మను చౌదరి జిల్లాకు వచ్చిన మూడున్నర సంవత్సరాల కాలంలో స్థానిక సంస్థల్లో బాగా కష్టపడి రాణించారని అభినందించారు. అదనపు కలెక్టర్ మను చౌధరి మాట్లాడుతూ తాను జిల్లాకు వచ్చిన కొత్తలో నాగర్ కర్నూల్ జిల్లా వెనకబడి ఉండేదని అయితే రాష్ట్ర ప్రభుత్వం కృషి వల్ల సాగు నీరు వచ్చి ఆర్థికంగా బలోపేతం అయిందన్నారు. వైద్య కళాశాల వచ్చిందని, ఇతర మౌలిక రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి ధ్యానంలో నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తున్నారని ఇదే స్ఫూర్తిని భవిస్యతులో ను ప్రదర్శించాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల అధికారులు శాలువాలు, మేమెంటో లు, పూల బోకెలతో ఘనంగా సన్మానించారు.

కోడేరు మండల నూతన కమిటీ ఎన్నిక

కోడేరు : జనసేన పార్టీని కోడేరు మండల పరిధిలో ప్రతి గ్రామాలలో బలంగా ముందుకు తీసుకు వెళ్ళే విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం జనసేన పార్టీ సిద్ధాంతాలు ముందుకు తీసుకెళ్లే విధంగా జనసేన పార్టీ పనిచేస్తోందని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. జనసేన పార్టీ కోడేరు మండల కమిటీని నియమించారు. .ఈ కమిటీ సభ్యులందరికీ పార్టీ తరపున నియమితులైన కమిటీ కి కోడేరు మండల కేంద్రానికి చెందిన పోలోజు రాఘవేంద్ర చారి అధ్యక్షులు గా, ఎం,డి జాంగిర్ ఉపాధ్యక్షులు గా, దుదురుక నారాయణ ఉపాధ్యక్షులు గా, ఎం,డి పాషా ప్రధాన కార్యదర్శి గా పలువురు నియామకమైనట్లు వారు తెలిపారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

పదర : అర్హులైన రైతులందరూ రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని పదర వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు, పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో నీ గ్రామాలకు చెందిన కొత్తగా పట్టాలు పొందిన, పోడు వ్యవసాయ పట్టాలు పొందిన 18 నుండి 59 సంవత్సరాల అర్హులైన రైతులందరూ రైతు



బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు, ఆగస్టు ఐదు వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన అన్నారు, రైతు బీమా నమోదు కోసం పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్ తో జత చేసి ఏఈఓ కు ఇవ్వాలని ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలన్నారు.

గ్రంధాలయ నూతన భవనానికి కపిలవాయి లింగమూర్తి పేరు

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో నాగర్ కర్నూల్ జిల్లా విశ్వబ్రాహ్మణ / విశ్వకర్మ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మగౌరవ బహిరంగ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,ఎమ్మెల్సీలు మధుసూదన చారి ,గోరేటి వెంకన్న ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ / విశ్వకర్మల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నది,అని అన్నారు, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న గ్రంథాలయ నూతన భవనానికి కపిలవాయి లింగమూర్తి పేరు పెడుతామని, గ్రంథాలయం అయన కాంస్య విగ్రహం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు,విశ్వబ్రాహ్మణ / విశ్వకర్మ కమిటి సభ్యులు,వారి కుల బందువులు పాల్గొన్నారు

కంపచెట్లు తొలగింపు

కోడేరు : మండల కేంద్రంలో సాయి కుంట చెరువులో కరెంటు వైర్లకు చుట్టూ కంప చెట్లు అల్లుకపోవటం ద్వారా కరెంటు సమస్యతో అన్నదాతలు చేస్తున్న వ్యవసాయానికి కంపచెట్లు తొలగించారు. అడ్డుపడి కరెంటు సమస్య ఉండటంతో ఈ యొక్క సమస్యను రైతులు లైన్మెన్ ప్రభాకర్ గారి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి కట్టర్ వెంకటయ్య సబ్ స్టేషన్ ఆపరేటర్ జితేందర్ రెడ్డి స్పాట్ బిల్లర్ పవన్ స్వయానా గొడ్డలి చేతబట్టి కంపచెట్లను తొలగించి రైతుల సమస్యను తొలగించారు. కావున వీరి యొక్క స్పందనకు సీపీఐ(ఎం) పార్టీ కోడేరు గ్రామ కమిటీ తరపున పి రవి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కేబుల్ ఛానల్స్ రిపోర్టర్లు నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కోఆపరేటివ్ సొసైటీ సమావేశ మందిరంలో మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా వివిధ కేబుల్ ఛానల్స్ రిపోర్టర్లు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో జిల్లాలో కేబుల్ చానల్లో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులు అందరూ ఐక్యమత్యంగా ఉండాలనే నిర్ణయంతో అందరి సమక్షంలో జిల్లా నూతన కేబుల్ చానల్స్ రిపోర్టర్లు అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి ఎన్నికైన వారు గౌరవ అధ్యక్షులుగా దుమ్మర్ల .భాస్కర్ ,గౌరవ సలహాదారులుగా సురేష్ ఎనిక కాగా జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఆవుల భాస్కర్ బాబు సాగర్, ప్రధాన కార్యదర్శిగా సిలికేశ్వరం శేఖర్,కోశాధికారిగా అనిల్ రెడ్డివైస్ ప్రెసిడెంట్లుగా ప్రకాష్ నాగర్ కర్నూల్ , నరేందర్ నాగర్ కర్నూల్ కురుమూర్తి కొల్లాపూర్ ,మల్లేష్ కల్వకుర్తి లు ఎన్నికయ్యారు. అదేవిధంగా సహాయ కార్యదర్శిగా నాగరాజు కార్య నిర్వహణ కార్యదర్శిగా బాలుప్రచారం కార్యదర్శిగా మ్యాదరి సైదులు సంయుక్త కార్యదర్శిగా పరమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆవుల భాస్కర్ బాబు సాగర్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా సమర్థవంతంగా కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటి శేఖర్ సాగర్ వెంకటయ్య మణి కిషోర్ ఆనంద్ రాజేష్ , వివిధ ప్రాంతాల రిపోర్టర్లు పాల్గొన్నారు.

"ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై పోరాటాల్లో పాల్గొనండి!

నవతెలంగాణ - కందనూలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉపాధ్యాయ, విద్యారంగ వ్యతిరేక విధానాలపై యుఎస్పీసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశలవారీ పోరాటంలో ఉపాధ్యాయులు కీలకంగా పాల్గొనాలని యుఎస్పీసి నాగర్ కర్నూల్ జిల్లా స్టీరింగ్ కమిటీ పిలుపునిచ్చింది.స్టీరింగ్ కమిటీ కన్వీనర్లు టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.యం.శ్రీధర్ శర్మ, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.రామస్వామి, కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాలిట శాపంగా పరిణమించిన సామాజిక ఆర్థిక భద్రత లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ అమలుకు కారణమైన పిఎఫ్ఆర్డీఏ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పిఆర్సీ కమిటీని వెంటనే నియమించి, పిఆర్సీ అమలులోకి వచ్చే వరకు జూలై 1 వ తేదీ నుంచి ఐఆర్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు పి.వహీద్ ఖాన్, జిల్లా కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్, సి.తిరుపతయ్య, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శులు శోభన్ బాబు, మోతీరాం, తిరుపతయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలను తగ్గించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



గట్టు : పెరిగిన కూరగాయల ధరలు తగ్గించాలని మండల కేంద్రంలోని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ పెరిగిన కూరగాయల ధరలు, గ్యాస్ ధరల కారణంగా పేద, మధ్య తరగతి ప్రజలు కొని, తినలేని పరిస్థితి నెలకొందన్నారు. పెంచిన నిత్యావసర సరుకుల ధరలతో పేదలు, మధ్యతరగతి ప్రజలు మూడు పూటలు తినటానికి నోచుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు. పేదలను పస్తులుంచడమేనా మన దేశ అభివృద్ధి, బంగారు తెలంగాణ అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. ఇప్పటికైనా కూరగాయల ధరలను తగ్గించాలని, లేనట్లయితే మహిళలంతా ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే కార్యక్రమాలను చేపడ్తామని హెచ్చరించారు. మొదట్లో నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ చేస్తామని కేంద్రం చెప్పటం జరిగిందని, అప్పట్లో సిలిండర్ ధర 450-తో ఇచ్చినప్పటికీ, ప్రస్తుత ధర రూ. 1250 కి పెరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వాలు విఫలయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పేదలు, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెంచిన ధరలను తగ్గించాలని, లేకపోతే పెద్ద యెత్తున పోరాటాలు, ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామాక్షి, ఫాతిమా, రాణి, సునీత, పావని , పరిమళ తదితరులు పాల్గొన్నారు.

దుర్గంధం..!

- పట్టించుకోని జీపీ సిబ్బంది



మల్దకల్ : మండలంలోని తాటికుంట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. గత నాలుగు రోజుల కిందట కుక్క మృతి



చెందింది. పాఠశాల మేయిన్ గేట్ సమీపంలో వంటగదికి దగ్గర్లో కుళ్లిపోయి పడి ఉన్నది. నాలుగు రోజులుగా దుర్వాసన వస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడంలేదు. దీనికి తోడు పాఠశాల సిబ్బంది, సర్పంచ్ ,గ్రామ కార్యదర్శి సిబ్బంది , మెయిన్ గేట్ కి దగ్గరలోనే కుళ్లిపోయిన కూరగాయలు, చెత్త చెదారం వేస్తుండటంతో దుర్గంధంగా మారి దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. పాఠశాల సమీపంలో అపరిశుభ్రత నెలకొంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పాఠశాల విద్యార్థులు , స్థానికులు అనారోగ్యాల బారిన పడే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా రోడ్డు



ఊట్కూర్ : ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామం నుంచి పులిమామిడికి వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది. మండలంలోని బిజ్వార్ గ్రామం నుంచి కిలోమీటర్ దూరంలో మలుపు వద్ద రోడ్డు ఒకవైపు కోతకు గురై ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ముఖ్యంగా రాత్రి సమయాలలో ఎప్పుడు ఎవరికీ ఏ రకంగా ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి దాపురించిందని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు తగు చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్ , వాహనదారులు కోరారు.

కలుగొట్లలో 'హరితహారం'



ఉండవల్లి : హరితహారంలో బాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఏపీవో శంకర్ నాయక్ తెలిపారు.మంగళవారం మండలంలోని కలుగొట్ల గ్రామం నుంచి పోతుల పాడి స్టేజి వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు. తుఫాన్ ప్రభావం వలన మంగళవారం వర్షాలు కురవడంతోమొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మన్నారు. గ్రామపంచాయతీ ఇచ్చిన టార్గెట్ ప్రకారం పదివేల ముక్కలు తగ్గకుండా 8వ విడత హరితర కార్యక్రమంలో భాగంగా కూలీలతో మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ఏపీవో తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని హరితహారం కింద మొక్కలు నాటే కార్యక్రమానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక..



జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టు మండలం రాయపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల దుర్మార్గపు, నీతి మాలిన రాజకీయాల పట్ల విసుగు చెంది ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారాన్నారు. నర్సింహులు, కర్రెప్ప, వీరేష్, రాజు, రాయిచూర్ రాముడు, ప్రేమ రాజు, మారెప్ప, జంబయ్య వీరన్న, కిష్టప్ప, హనుమంతు, భాస్కర్, నరసన్న, తిమ్మప్ప, బజారప్ప, నరసప్ప, యేసు, శ్యామ్, రాజు, నర్సింహులు, నాగన్న, వెంకటేష్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో శంకర్, వీరబాబు, మహబూబ్, రఘునాయుడు, విశ్వనాథ్ రెడ్డి, శ్రీకాంత్, షేక్ మజీద్, నల్ల రెడ్డి, గౌస్, జహంగీర్,రాము పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఊట్కూర్ : విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని షెడ్యూల్ కులాల (ఎస్సీ) బాలుర వసతి గృహంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు , లాంగ్‌నోట్స్, బెడ్ షీట్ , కార్పెట్స్, ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ హిబా దు ల్ రెహమాన్ , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల : చేనేత కార్మికుల సంక్షేమమే తెలంగాణా ప్రభుత్వం ధ్యేయంఅని, ఇందులో భాగంగా చేనేతలకు అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే బం డ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికులకు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిలుగా కలెక్టర్ వల్లూరు క్రాంతి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మన్న, అక్కల శాం తారాం, బసప్ప, శ్రీనివాసులు , విజయలక్ష్మి సమస్యలను వివరించారు. క్లస్టర్ స్కీం మం జూరు చేయా లనీ, పెన్షన్ కార్డు లు ఇప్పించాలని, బ్యాం కుల ద్వారా లోను, సబ్సిడీ పీ ఎం జీ వీ టీ వై పథకం బ్యాం కర్ల దృష్టికి తీసుకె ళ్లాలని, ఇండ్లు లేని వారికీ ఇంటి పట్టాలు ఇప్పించాలని, చేనేత కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిం చాలని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి స్కీం లు అందరికి చేరేలా పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేతకు చేయూత, చేనేత మిత్ర, పావలా వడ్డీ, చేనేత రుణ మాఫీ నేతన్నకు బీమా అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చేనేత కార్మికుల పించన్లు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేనేత కార్మికుల ఇల్లు వారి తండ్రి తాతల పేర్లపై ఉన్నందున అట్టి సమస్యను పరిష్కరి ంచేలా చర్యలు తీసుకుంటా మన్నారు. 1142 మగ్గాలకు జియో ట్యాగింగ్ చేయడమైనదని, మాస్టర్ ట్రైనర్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.చేనేత కార్మికులు తయారు చేసిన చీర లను అమ్ముకునేలా తగిన మార్కెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు ఇండ్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి మగ్గాన్ని జియో ట్యాగ్ చేస్తేనే వారికి ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత ఏడి గోవిందయ్య, ఎంపీపీ విజయకుమార్, కౌన్సిలర్ శ్రీనివాసులు, రామలింగేశ్వర కంబ్లె, శ్రీనివాసులు, నారా యణ, శ్రీమన్నారాయణ ,చేనేత కార్మిక సొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగాకి పెద్దపీట..

జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించి వైద్య రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏరియా ఆసుపత్రిలో ఐసీయూ, వయోవృద్ధుల ఫిజియోథెరపీ, జిల్లా మెంటల్ హెల్త్ క్లినిక్ ,ప్రాణవాయుగది, మార్చురీ గదులను ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి విభాగాల సేవలపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఐసీయూ యూనిట్ వల్ల మెరుగైన వైద్య సేవలు అందుతాయని, అలాగే వయోవృద్ధుల ఫిజియోథెరపీ, జిల్లా మెంటల్ క్లినిక్, ఆక్సిజన్ అందించేందుకు 60 సిలిండర్లు ఏర్పాటు చేశామని, వీటిపై స్టాఫ్ నర్సులకు అవగాహన కలిపించాలని ,ప్రాణవాయుగది ద్వారా జిల్లా ప్రజలకు మరిన్ని సేవలు అందుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్యసేవలు, వయోవృద్ధులకు పిజియోథెరపీ, అక్సిజన్ తదితర వాటిపై స్టాఫ్ నర్సులకు శిక్షణ ఇచ్చేందుకు సరోజినీ హస్పి టల్ వారి తో మాట్లాడి ఫాలప్ చేస్తామని అన్నారు. కార్యక మం లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శశికళ, ఆసుపత్రి సూపరి ంటెం డెంట్ డాక్టర్ కిషోర్,డాక్టర్‌హంశాలిని,వైద్యులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..

ఎమ్మెల్యేకు వినతి..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యల పరిష్కారాం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీపీ కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించేవిధంగా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, మోనేష్ మారోజు, నాయకులు పాల్గొన్నారు.

కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలో.
కరెంటు వెలుగుల బీఆర్ఎస్ కావాలో తేల్చుకోండి

ధరూర్ : కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలో.. కరెంటు వెలుగుల బీఆర్ఎస్ కావాలో రైతులు తేల్చుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించాలని పిలుపులో బాగంగా గద్వాల నియోజ కవర్గం ధరూర్ మండలంలోని చింతరేవుల రైతు వేదికలో నిర్వహించిన రైతుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు రైతు బంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభు త్వం అని చెప్పారు. రైతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు చాలు అన్న మాటను వెంటనే వెనక్కు తీసుకో వాలని, వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని గద్వాల రైతాంగం తరపున డిమాండ్ చేశారు.గతంలో కాంగ్రెస్ పార్టీ విధానాలవల్లే అభివృద్ధికి నోచుకోలేదన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ నజూమున్నీసా బేగం , జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, కౌన్సిలర్ నరహరి గౌడ్, సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, కో ఆప్షన్ నెంబర్. బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ గౌడ్, ఈశ్వర్ పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



ధరూర్‌లో..

నేటి ధర్నాను జయప్రదం చేయండి

ధరూరు : నేటి ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహ రైతులను కోరారు.మంగళవారం మండల కేంద్రంలో రైతులతో ఆయన మాట్లాడుతూ బుధవారం మండలకేంద్రంలోని బస్టాండ్ వైఎస్సార్ ఆవరణలో గద్వాల జిల్లాలోని ఎర్ర తెగులు వైరస్ సోకి అలాగే సుంకు రాకుండా నష్టపోయిన సీడు పత్తి రైతులకు నష్ట పరిహారంతో పాటు ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న సీడ్ పత్తిరైతుల ధర్నాను మండలంలోని సీడ్‌పత్తి రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమనికి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ , ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి , ఏ ఐ కె ఎస్ జాతీయ నాయకులు సారాంపలి మల్లారెడ్డి వస్తున్నట్లు పేర్కొన్నారు.



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్

అలంపూర్ : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్ అలంపూర్ ఎస్ఐ మహేందర్‌కు సూచించారు. మంగళవారం అలంపూర్‌లోని ప్రభుత్వఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా సెలవు దినాల్లో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గుర్తుతె లియని ఆకతాయిలు గదుల తలుపులు, కిటికీలు పగులగొట్టి బీరువాలను పగులగొట్టడానికి ప్రయత్నించారని అన్నారు.ఈ విషయాన్ని ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాసులు తమ దృష్టికి తీసుకు రావడంతో పాఠశాల సందర్శించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు. గతంలో కూడా ఫర్నీచర్ ధ్వంసం చెసి, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు తీసుకువెళ్ళారని, ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



ఏఎన్ఎం, అంగన్‌వాడీలకు శిక్షణ

ధరూర్ : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నులిపురుగుల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లకు నులిపురుగుల నివారణపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంవత్సరం నుంచి 18 సంవత్సరాల పిల్లలకు 400 ఎంజి టాబ్లెట్లు విధిగా భోజనం తరువాత అందరికీ ఇవ్వాలని స్థానిక వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు , అంగన్వాడీలు ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బాండ్ల అందజేత

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా లో కులాంతర వివాహం చేసుకున్న రెండు గంటలకు ఒక్కొక్కరికీ రెండు లక్షల 50 వేల చొప్పున ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని శ్వేతా ప్రదర్శన ఆధ్వర్యంలో రెండుగంటలకు ఫిక్స్ డిపాజిట్ బాండ్లను అందజేశారు.

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం : ఎంపీడీవో

ఊట్కూర్ : మైనార్టీ కార్పొరేషన్ దరఖాస్తులను త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపీడీవో కాళప్ప అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో మైనార్టీ కార్పొరేషన్ కింద 7 యూనిట్లు మంజూరు కాగా జనాభా ప్రాతిపదికంగా ఇవి సరిపోవు అని గతంలో మైనార్టీలు వినతిపత్రం అందజేయడంతో ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మరో ఏడు యూనిట్లు మంజూరయ్యాయని, మండలంలో కొత్తవి పాతవి యూనిట్లు మొత్తం 14 యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు, వీటికి గానూ 414 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇంటర్వ్యూలు చేయడంలో జాప్యం జరిగిన విషయం వాస్తవం అని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును యూనిట్ల వారీగా పరిశీలించనున్నట్లు వివరించారు. మండలంలోని పగిడి మారి, చిన్న పొర్ల, ఊట్కూర్, పులిమామిడి గ్రామాల్లో మైనార్టీల జనాభా ఎక్కువ ఉందన్న విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి ద్వారా ఇంటింటికీ తిరిగి క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి నివేదికను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు.



నియామక పత్రాల అందజేత

జోగులాంబ గద్వాల : మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కోసం జోగులాంబ గద్వాల్ లో కాంట్రాక్టు పద్ధతిన పని చేయుటకు సిబ్బం దిని నియమించడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఐఏఎస్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ , జిల్లా సంక్షేమ అధికారిణి ముషాహిదా బేగం చేతులమీదుగా నియామక పత్రాలు జారీ చేయడం జరిగింది. జిల్లా మిషన్ కోఆర్డినేటర్‌గా జ్యోత్స్న ను, జెండర్ స్పెషలిస్ట్‌గా చిట్టెమ్మ, సరోజ, అకౌంటెంట్‌గా నాగరాజు, ఎంటీఎస్‌గా రామేశ్వరిలను మార్గదర్శకాల ప్రకారం విద్యార్హతలు, అనుభవం పరిశీలించి, ఇంటర్వ్యూ ద్వారా నియమిం చినట్లు పేర్కొన్నారు. వీరంతా మహిళా సాధికారత కోసం ప్రభుత్వ పథకాలు/ కార్యక్రమాలు, శిక్షణ సామర్థ్యాలను పెంపొందించడం కోసం అవగాహన కల్పిం చడం జరుగుతుంది.



బీఆర్ఎస్ నాయకుడికి నివాళి





మల్దకల్/ధరూర్ : మండలంలోని దాసరపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దవన్నగారి నర్సింహులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి ఆయన స్వగృహానికి చేరుకుని పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సవారన్న మాతృమూర్తి హనుమక్క మృతి చెం దారు. ఎమ్మెల్యే ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంబడి ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ భరత్ రెడ్డి, కౌన్సిలర్ నరహరి గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్‌లో: గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని భీంపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గౌని బాలప్ప అనారోగ్యంతో మృతి చెందారు .ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి ఎంపీపీ నజూమున్నీసా బేగం, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి , సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ నరహరిగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, బీఆర్ఎస్ యూత్‌ఉపాధ్యక్షుడు కృష్ణ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



ధరూర్ : జోగులాంబ గద్వాల కే టి దొడ్డి మండలంలో మంగళవారం తెల్లవారుజామున పొలం దగ్గర విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా కురువ రాము విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.